# విశాఖ ఉక్కుని సెయిల్ లో విలీనం చేయాలి - ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు

● రెండవరోజు శిబిరంలో కేంద్ర కార్మిక సంఘాలు ● విశాఖ ఉక్కుకు సొంతఘనులు కేటాయించాలని డిమాండ్

**కాకినాడ/కలక్టరేట్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు గాంధీ మహాత్ముని 155 జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి, ఎఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యనారాయణ, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ను 32 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో, 67 మంది ఎంపీల రాజీనామాలతో, 30 గ్రామాల రైతుల 32వేల ఎకరాల భూముల త్యాగంతో సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగం పరిశ్రమలలో ఉత్పాదకత ఉండదని, సామర్థ్యం మేరకు ఉద్యోగులు పనిచేయరని ప్రచారం చేస్తున్న కార్పొరేట్, భుర్జువా మేధావులు విశాఖ ఉక్కు పరిశ్రమలో తయారయ్యే నాణ్యమైన ఉక్కును ప్రైవేటు ఉక్కు సంస్థలు ప్రజలకు ఎందుకు అందించలేకపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. సొంత ఘనులు లేకపోయినా ముడిసరుకు అవసరంమేరకు అందించిన సంవత్సరంలో 120 శాతం సామర్థ్యంతో పనిచేయటం కనిపించలేదా అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వీరావేశంతో జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇప్పుడు ఉక్కు పరిశ్రమలోని 4వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యోగులను ఇతర రాష్ట్రాలకు బలవంతపు ట్రాన్స్ ఫర్స్ చేస్తుంటే ఉద్దేశపూర్వకంగా మౌనం ఎందుకు వహిస్తున్నారో ఆంధ్రా ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పరిశ్రమలే పెట్టని ప్రైవేటు సంస్థలకు ఇనుప ఖనిజం కేటాయిస్తూ, ప్రజల సంపదతో నిర్మించిన, త్యాగలతో సాధించుకున్న విశాఖ ఉక్కుకు సొంత ఘనులు కేటాయించకుండా నష్టాలొస్తున్నాయని, సెంటిమెంటుతో ఆలోచించకూడదని చెప్పటం తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందంగా వ్యవహరించడం మానుకోవాలని హెచ్చరించారు. బీజేపీ విధానాలను వంటబట్టించుకుని కలిసున్న ఆంధ్రా ప్రజలను మత ప్రాతిపదికన విడదీసేందుకే ఆధారాలు చూపలేని లడ్డు కల్తీ వ్యవహారాన్ని తెరమీదకు తీసుకువచ్చారని సుప్రీంకోర్టు ప్రశ్నలతో స్పష్టమవుతోందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలుచేయలేక తిరుపతి వెంటేశ్వరస్వామిని అడ్డం పెట్టుకుని ప్రజల నెత్తిపై భస్మాసుర హస్తం పెట్టాలనుకుంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూస్తూ




ఉరుకోరని, ఉద్యమాలతో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ శిబిరానికి ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘం నగర అధ్యక్ష, కార్యదర్సులు సంజయ్, వాసు, రూరల్ కమిటీ సభ్యుడు రోహిత్, పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు దూసర్లపూడి రమణరాజు, మద్యపాన నిషేధ కమిటీ నాయకులు సూర్యనారాయణ, ఏపీ నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, హ్యూమన్ రైట్స్ నెంబర్ ఎన్.అప్పారావు మద్దతు తెలియజేశారు రెండవ రోజు దీక్షలలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, నగర అధ్యక్ష, కార్యదర్సులు పద్మావతి, భారతి, ఆశా కార్యకర్తలు చెక్కల వేణి, మాలకా నాగలక్ష్మి, దేవి, సోని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి రమణమ్మ, జిల్లా కమిటీ సభ్యులు రాజేశ్వరి, ఎస్తేరు రాణి, సిఐటియు అనుబంధ ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు నందేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మాలకా రమణ, సిపిఐ జిల్లా కార్యదర్శి బోడకొండ, సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ రామయ్య, మధు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి తోకల అన్నవరం, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముమ్మిౕతి నాని, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు వి.రమణ, టౌన్ సెక్రటరీ సిహెచ్.వీరబాబు, ఉపాధ్యక్షులు సాయి, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు మారుకుర్తి యేసు, గంటా బాలరాజు, ఏఐసిసిటియు నాయకులు ఏసురత్నం, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**పెడన,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారంలో ఘనంగా జరిగాయి. పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు బాపూజీ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లింగాల సుధాకరరావు ఆకురాతి జనార్దన్ రావు కొల్లూరి నాగభూషణం జన్యావుల లీలా కృష్ణ చిత్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో దసరా సంబరాలు




**మైలవరం,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** విజయదశమి ని పురస్కరించుకొని మైలవరం పట్టణం లోని నారాయణ స్కూల్ లో బుధవారం దసరా సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. నారాయణ స్కూల్స్ ఏ.జి.యమ్.హరిష్ బసవరాజు,ఆర్.ఐ మేక గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రత్నకూమారి జ్యోతి ప్రజ్వలన చేసి దసరా ఉత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి అవతారాలతో వచ్చి అందరిని అలరించారు. బతుకమ్మ ఉత్సవాలు తదితర ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సంబరాలలో ఈ-కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ అది లక్ష్మి, ఈ ఛాంప్స్ ఫ్లెస్ ప్రిన్సిపాల్ మనిషా, డీన్ శామ్సన్, వి.వొ దివ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాంధీజీ కి నివాళులు అర్పించిన పౌరసరఫరాల శాఖ చైర్మన్ తోట సుధీర్



**కాకినాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ నగర అధ్యక్షుడు కూటమి నాయకులు తోట సుధీర్ ముందుగా తన కార్యాలయంలో స్వతంత్ర సమరయోధులు గాంధీ జీ, లాల్ బహదూర్ శాస్త్రి, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం,గాంధీ నగర్ కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని మన కాకినాడ నగరంలో కొన్ని ప్రాంతాల్లో ఆయన నడయాడిన ప్రాంతాలు చాలా ఉన్నాయని వాటిలో గాంధీ నగర్ ప్రాంతం ఒకటని గుర్తు చేశారు. అలాగే ఉప్పు సత్యాగ్రహం సమయంలో కూడా గాంధీజీ మన ప్రాంతానికి మంచి పేరు తీసుకుని వచ్చారని ఇటువంటి వారికి నివాళులు అర్పించటమే కాకుండా గొప్ప వ్యక్తుల చరిత్ర రాబోయే తరాలవారికి ప్రతి ఒక్కరూ తెలియ పరిచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,తలాటం సత్య,ఆకుల శ్రీనివాస్, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, జొన్నాడ వెంకట రమణ, సూరిబాబు, మెంటారావు,యేలేటి సోని ఫ్లోరిన్,బండి సుజాత, తోలేటి నాగమణి,శిరిష కోటిపల్లి సత్యవతి,అరిగెల శివాజీ సుంకర సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సఫర్డ్ హైస్కూల్లో మహనీయులకు నివాళులర్పించిన కొల్లి



**జి.కొండూరు,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** స్థానిక ఆక్సఫర్డ్ హైస్కూల్ లో జాతిపిత గాంధీజీ,దేశ్ కీ నేత మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు బుధవారం ఘనం గా నిర్వహించారు.పాఠశాల డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు పాఠశాలలో ఉన్న గాంధీ జీ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం ఆ మహనీయులు దేశానికి అందించిన సేవలను కొనియా డారు.

## అహింసా మార్గంలో పయనించాలి

● లైన్.ప.గో.జి.మాజీ గవర్నర్ మాదిరెడ్డి బాబు జీ





**కాకినాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరు హింసను వీడనాడి అహింస వైపు పయనించాలని లైన్స్ పశ్చిమగోదావరి జిల్లా మాజీ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీ రావు పిలుపునిచ్చారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని కాకినాడ సఖి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఉత్సవాలు కాకినాడ విముక్తి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా బాబుజీ రావు విచ్చేసి ఆయన సౌజన్యంతో కాకినాడ విముక్తి కాలనీ లోని పేదలకు అన్నదానం,వస్త్ర దానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయా లకు అనుగుణంగా సహనము, శాంతి, సమ సమానత్వం, అహింసా మార్గాన్ని ఆచరిస్తూ స్వచ్ఛ భారత్ దిశగా దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్నారు. విముక్తి కాలనీలోని పేద ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అక్కడ పేద ప్రజలకు భోజనం ఆరగించేందుకు ప్లేట్లు అందజేయనున్నట్లు బాబూజీ రావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సఖి లైన్స్ క్లబ్ సభ్యులు బాబుజీ రావును సత్కరించారు. ఈ కార్యక్రమంలో సఖి లైన్స్ క్లబ్ సభ్యులు నాగలక్ష్మి,రమణి, సావిత్రి,అన్నపూర్ణ, స్వప్న,కాకినాడ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు



**వీరులపాడు,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** మండలం లో జయంతి గ్రామంలో జాతి పిత మహాత్మా గాంధీజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించి ఈ కార్యక్రమంలో కోదూరు పుల్లయ్య. కొల్లిపాటి శ్రీను. కోదూరు కృష్ణాంజనేయులు. తొండపు భద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, కోదూరు నాగేశ్వరరావు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కొణతం సుబ్బారావు మాస్టర్ కి అభివందనాలు చెప్పారు.

## రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం



**నూజివీడు,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం, నూజివీడు ప్రాంగణంలోని ఎన్.ఎస్.ఎస్. విభాగం, యూనిట్-1, 5&7ల ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ దివస్ సందర్భంగా డైరెక్టర్ ఆచార్య ఎస్ అమరేంద్ర కుమార్ గారు, పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణరావు గారు, DSW బాయ్స్ బ్రహ్మ స్వాములు, సివిల్ హెచ్.ఓ.డి. సునీల్ భగత్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు వాలంటీర్స్ రో బ్లాక్ లోని సివిల్ ఇంజనీరింగ్ ల్యాబ్స్ వద్ద మొక్కలను నాటారు. అలానే స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ప్రీ ఫ్యాబ్ క్యాంపస్ లోని రో బ్లాక్ లో ఉన్న పిచ్చి మొక్కలను పీకడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, చెత్తా చెదారాన్ని తొలగించి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారని ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ శ్రావణి కనకకుమారి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లయిన డా. డా. సీతాపతిరావు, డా.పి.వి. లక్ష్మణరావు, బొత్స శ్రీనివాసరావు, మధులు నిర్వహించారు. ఈరోజు ఎన్.ఎస్.ఎస్ రెగ్యులర్ యాక్టివిటీస్ లో పాల్గొన్న యూనిట్ 1,5 & 7 వాలంటీర్లు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం కల్పించిన డైరెక్టర్ గారికి, ఏ.ఓ గారికి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ గారికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ బృందాలకు డైరెక్టర్ ఆచార్య యస్. అమరేంద్ర కుమార్, పరిపాలనాధికారి డా. బి. లక్ష్మణ్ రావు, సివిల్ హెచ్.వో.డి సునీల్ భగత్, ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ కనక శ్రావణి గారలు తమ అభినందనలను తెలియజేశారు.

## కుంటముక్కల లో గాంధీజీ జయంతి



**జి.కొండూరు,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామంలో లింగాల సుందరం లైబ్రరీ నందు బుధవారం మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ జయంతి ఘనంగా నిర్వహించారు.ఆ గ్రామ సర్పంచ్ వంగూరు కుమారి, లైబ్రరీ కన్వీనర్ వంగూరు కెనడి తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమరయోధులలో మహాత్మా గాంధీ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు.సత్యాగ్రహమే ఆయుధంగా,అహింస అనే ఆయుధాల తో కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి న బాపూజీ ఒక దశలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడని కొనియాడారు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్తు బహిష్కరణ, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా లాంటి అనేక ఉద్యమాలతో ఆంగ్లేయుల గుండెల్లో నిద్రపోయారన్నారు.హిందువులు,ముస్లిములు,సిక్కులు, క్రైస్తవులు అందరూ అన్నదమ్ములు లాగా ఉన్న దేశాన్ని మత ప్రాతిపదికన విభజించడాన్ని గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని వంగూరు కెనడి తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శివ సాయి, శ్రీలక్ష్మి, వరలక్ష్మి, కావ్య, కోటేశ్వరమ్మ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో వైభవంగా జరిగిన గాంధీ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ హనుమాన్ నగర్ లో ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో సత్కరించి నివాళులర్పించారు. బహిరంగ సభ ఏర్పాటు చేసిన హనుమాన్ నగర్ కమిటీ ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా వీరమాచినేని సత్యప్రసాద్ చలమలచెట్టి రమేష్, ఫ్లాగ్ యాస్టింగ్ చేసి మహాత్మా గాంధీ గురించి ఆయన చేసిన మంచి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నందూరి శర్మ, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీమన్నారాయణ, వీరమాచినేని బుజ్జి, హనుమాన్ నగర్ కమిటీ నెంబర్ సీత, తాడిచెట్టి శ్రీనివాసరావు, అక్కినేని రాఘవేంద్రరావు, బి భాస్కర్, మరియు కమిటీ ప్రెసిడెంట్ గౌతమ బుద్ధుడు, సెక్రటరీ లైన్ ప్రెసిడెంట్ కళ్ళే పల్లి నారాయణరావు, పోట్ర వెంకటేశ్వరరావు, ఇందుపల్లి రవికుమార్, అంగన్వాడీ టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు, పెద్దలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో గాంధీ, శాస్త్రిజీలకు ఘన నివాళి



**నందిగామ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జాతిపిత మహాత్మా గాంధీజీ మరియు భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిజీ జయంతి సందర్భంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాహాత్మ గాంధీ సత్యాగ్రహం,అహింస అనే ఆయుధాలతో కొల్లాయి గట్టి, చేతి కర్ర బట్టి, నూలు వడికి, మురికివాడాలను శుభ్రంచేసి, అన్ని మతాలు కులాలు ఒకటేనని చాటి చెప్పారని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ గఆశయాలకు అనుగుణంగానే మన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి స్థానిక స్వపరిపాలన రూపురేఖలు మార్చారని గ్రామ స్వరాజ్య స్థాపనకు కృషి చేశారని పేర్కొన్నారు.భారతదేశ రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారు స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారని, 1965 సంవత్సరం భారత్-పాకిస్తాన్ యుద్ధ కాలంలో దేశాన్ని నడిపించారని, ఆయన నినాదం "జైజవాన్ - జైకిసాన్" యుద్ధ సమయంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చి ప్రస్తుత కాలంలో వరకు ప్రజల హృదయాల్లో గుర్తుండిపోయిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్యదర్శి సత్యనారాయణ సేవలు అభినందనీయం

● బదిలీ అభినందన సభలో గ్రామ ప్రజలు, సిబ్బంది





**కాకినాడ రూరల్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ ఇంద్ర పాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఐదు సంవత్స రాలు సేవలందించి నేడు సూరంపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సేవలు అభినందనీయం అని ఇంద్ర పాలెం గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు. ఇంద్రపాలెం గ్రామ ప్రజలు, సిబ్బంది ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బదిలీ అభినందన సభలో కార్యదర్శి బి.సత్యనారాయణ సేవలను, ఇంద్రపాలెం అభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎంతో ఉంది అని అన్నారు. ముందుగా సత్యనారాయణ, హేమావతి దంపతులను దుశ్శాలువాలు, పూలమాలలుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంద్రపాలెం గ్రామ ప్రజలు తనపై చూపిన ప్రేమాభిమానాలు కృతజ్ఞతలు తెలిపుతూ ఈ జ్ఞాపకాలను గుండెల్లో పదిలంగా ఉంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రామలింగేశ్వర రావు , వాసంశెట్టి అంజిబాబు,కాదా ప్రసాద రావు,నురుకుర్తి నాగబాబు , పితాని రాంబాబు,గవర శ్రీరాములు,దొడ్డి పట్ల అప్పారావు,అన్ని రాజకీయ పార్టీ నాయకులు , కార్యకర్తలు , పంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న బాలిక అంకితకు 50,000 సహాయం అందించిన మానవత



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** నైతిక విలువలు కోల్పోతున్న ఈ రోజుల్లో సేవ చేద్దామనే ఆశయంతో హనుమాన్ జంక్షన్ లోఉన్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మానవత్వంతో ముందుకు వచ్చి తనవంతు ధర్మాన్ని నిర్వహిస్తుంది. వాళ్ళెవరో వీళ్లకు తెలియదు వీళ్లెవరో వాళ్లకు తెలియదు. బాధల్లో ఉంటే ఆదుకోవటం మాత్రం మానవత కు తెలుసు. వీరవల్లి కి చెందిన మందారపు రమేష్ కుమార్, రాజేశ్వరి లు ప్రస్తుతం ఆగిరిపల్లి లో ఉంటున్నారు. వీరి కుమార్తె అంకిత కు చిన్న వయస్సులోనే వెన్ను పూస సమస్య వచ్చింది. ప్రతి సంవత్సరం ఆపరేషన్ చెయ్యాలి . ఖర్చుతో కూడుకున్నది. ఒక్కసారి అయ్యే పనికాదు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో బుదవారం మానవత రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రెసిడెంట్ గూడపాటి జయరామ చంద్రరావు చేతుల మీదుగా 50,000 వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందించారు. మానవత సంస్థ 20,000 వేల రూపాయలు, అడపా మధు 10,000 ( కెనడా ) నరహరశెట్టి ఉదయ భాస్కర్ 10,000 ( యు ఎస్ ఏ ) బయ్యాపులరెడ్డి ప్రసాదరెడ్డి 10,000 ( హైదరాబాద్ ) అందించినట్లు మారుబోయిన తెలిపారు. గత సంవత్సరం కూడా ఈ పాప ఆపరేషన్ నిమిత్తం 47,000 వేల రూపాయలు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానవత సెక్రటరీ పాబోలు గణేష్ బాబు, జన్యావుల వెంకట సత్యనారాయణ, వేగిరెడ్డి సూర్య నారాయణ, నారగాని కొండలరావు, వడ్డి రాజేశ్వరరావు, కొట్నాని రామచంద్రరావు, కూరెళ్ళ సబ్బాచారి, దయాల ప్రభాకరరావు, పి వి చలం తదితరులు పాల్గొన్నారు. ముందుగా గాంధీ జయంతి సందర్భంగా మానవత కార్యాలయం ముందు ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బియ్యం కూరగాయలు పంపిణీ




**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 2 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మురికివాడల్లో నివసించే రోజువారి కూలీలకు కమ్మవారి ఐక్య సేవా సమితి ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బియ్యం కూరగాయలు పంపిణీ చేయడం జరిగింది. కొల్లిపర కిషోర్ గారు సహకారంతో 50 పేజీల బియ్యం పరుచూరి వైష్ణవి ఫౌండేషన్ సహకారంతో 150 కేజీల బియ్యం 25 కేజీల కూరగాయలు, బాల బాలికలకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లో నిరుపేదలకు వారానికి ఒక్కసారి భోజనం, బియ్యం, కూరగాయలు, నిత్యవసర వస్తువులు సమితి ద్వారా పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు తెలియజేశారు. సమితి గౌరవ సలహాదారులు అట్లూరి రాజశేఖర్ మాట్లాడుతూ సమితి ద్వారా నిరుపేదలకు కుల మతాలకు అతీతంగా, నిరుపేదలకు భోజనం, కూరగాయలు బియ్యం, నిత్యవసర వస్తువులు ఏర్పాటు చేస్తున్నామని, వృద్ధాశ్రమములలో వృద్ధులకు ఆహారం, పిండి వంటలు అందజేస్తున్నామని, నిరుపేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, నిరుపేదలకు వైద్య సహాయం వంటి అనేక సేవా కార్యక్రమాలు సమితి ద్వారా నిర్వహిస్తున్నట్లు అట్లూరి రాజశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సహాయ కార్యదర్శి పొట్లూరి సత్య ఫణీంద్ర, చిగులూరి ఫణీంద్ర, పరుచూరి ధీరజ్, మణికంఠ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఇరాన్-ఇజ్రాయెల్... నాటి స్నేహం నేడు శత్రుత్వంగా ఎలా మారింది?

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఇజ్రాయెల్ - ఇరాన్ ల మధ్య జరుగుతున్న ఘర్షణలే హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాంతీయ యుద్ధం ముదిరి పాకాన పడి, మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే అవకాశాలున్నాయనే ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో.. ఇప్పుడు బద్ధ శత్రువులుగా ఉన్న ఇరాన్ - ఇజ్రాయెల్ లు ఒకప్పుడు మిత్రులనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అవును... ఇప్పుడు నువ్వా నేనా అంటూ తీవ్ర ఘర్షణకు దిగిన ఇజ్రాయెల్ - ఇరాన్ లు ఒకప్పుడు మంచి మిత్రులుగా ఉండేవారు. అమెరికాకు తెలియకుండా ఇరాన్ కు రహస్యంగా ఇజ్రాయెల్ సహాయ సహకారాలు అందించేదంటే వీరి స్నేహం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే.. వీరి స్నేహం చిగురించడానికి.. పరస్పరం సహకరించుకోవడానికి ఇరాక్ తో ఇద్దరికీ ఉన్న వైరమే ప్రధాన కారణం అని చెప్పొచ్చు. వివరాల్లోకి వెళ్తే... 1960ల్లో ఇరాక్ లోని సున్నీ నాయకత్వాన్ని తమ ప్రాంతీయ విస్తరణ లక్ష్యాలకు ముప్పుగా షియాల పాలనలోని ఇరాన్ భావించేది. ఇదే సమయంలో... అరబ్ దేశాల నుంచి ముప్పుతో నాడు ఇజ్రాయెల్ ఇబ్బందిపడేది. ఈ సమయంలో... ఇరాన్ సీక్రెట్ పోలీస్ "సావక్", ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ సంస్థ "మొస్సాద్" కలిసి "కర్దు" వేర్పాటువాదులను బలోపేతం చేసేవి. వీరు ఇరాక్ కు సమస్యగా తయారయ్యారు. ఆ సమయంలోనే టెహ్రాన్ లో ఇజ్రాయెల్ అప్రకటిత దౌత్యకార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసింది. అయితే.. అరబ్ దేశాల్లో ఇజ్రాయెల్ పై ఉన్న వ్యతిరేకత దృష్ట్యా ఈ విషయం బయటకు పొక్కకుండా ఇరాన్ జాగ్రత్తపడేది. అంటే ఇటు అమెరికాకు పూర్తిగా తెలియకుండా ఇజ్రాయెల్.. అరబ్ ప్రపంచానికి తెలియకుండా ఇరాన్.. కలిసి ఒకరికొకరు సహకరించుకుంటూ రహస్య స్నేహితులుగా మెలిగారన్నమాట. అలా 1960ల్లో ప్రారంభమైన వీరి (రహస్య) స్నేహం... 1977లో వీరి బంధం మరింత బలపడింది. ఇరాన్ కోసం ఇజ్రాయెల్ ఏకంగా ఉపరితలంపై నుంచి అలా పైకి ప్రయోగించే అణుక్షిపణులను సిద్ధం చేసే ప్రాజెక్ట్ చేపట్టింది. దీనికి"ఆపరేషన్ ఫ్లవర్" అనే నామకరణం చేశారు. దీనికోసం అడ్వాన్స్ గా నాటి ఇరాన్ ప్రభుత్వ.. ఇజ్రాయెల్ కు 260 మిలియన్ డాలర్ల చమురును సరఫరా చేసిందని చెబుతారు. ఇక 1980-88 మధ్య ఇరాక్ తో జరిగిన ఇరాన్ యుద్ధంలో కూడా టెహ్రాన్ కు ఇజ్రాయెల్ నుంచి సహకారం కొనసాగింది. ఆ సమయంలో ఇరాక్ నేత సద్దాం హుస్సేన్ అణుబాంబు ఆశలు ఇజ్రాయెల్ ను భయపెట్టాయి. ఈ సమయంలో అమెరికా ఆంక్షలను సైతం పక్కనపెట్టి మరీ ఇరాన్ కు ఇజ్రాయెల్ నుంచి ఆయుధాలు పంపించినట్లు చెబుతారు. ఆయితే... ఈ యుద్ధం పీక్స్ కి చేరే సమయానికి టెహ్రాన్ కు వనరులు హరించుకుపోయాయి. ఆ సమయంలో ఇరాన్ కు అవసరమైన అమెరికా తయారీ ఎఫ్-4 ఫైటర్ జెట్లను ఇజ్రాయెల్ రహస్యంగా ఫ్రాన్స్ కు తరలించి.. అక్కడ నుంచి ఛార్టర్ ఫ్లైట్స్ లో ఇరాన్ కు పంపింది. కారణం... ఇరాక్ విజయాన్ని అడ్డుకోవడమే నాటి ఇజ్రాయెల్ ప్రభుత్వ లక్ష్యం. దీంతో... ఇరాన్ కు ఇజ్రాయెల్ పూర్తి మద్దతు ఇచ్చేది. కట్ చేస్తే... ఇరాక్ తో యుద్ధం సమయంలో అద్భుతంగా ఉన్నట్లు కనిపించిన ఇరాన్-ఇజ్రాయెల్ స్నేహం 1990ల నాటికి తగ్గిపోయింది. ఓ పక్క ఇరాక్ తో ముప్పు తొలగిపోవడం.. మరోపక్క ఇజ్రాయెల్ వ్యతిరేక హెజ్ బొల్లా, హమాస్ లకు ఇరాన్ మద్దతు ఇవ్వడం మొదలుపెట్టడంతో వీరి స్నేహానికి బీటలు వారి శత్రుత్వం మొదలైంది. పోటాపోటీగా ఇజ్రాయెల్.. ఇరాన్ అధినేతల వార్నింగ్ ఈ నేపథ్యంలోనే 2006లో హెజ్ బొల్లాతోనూ, 2008లో హమాస్ తోనూ ఇజ్రాయెల్ పోరాడాల్సి వచ్చింది. అయితే... ఈ రెండు గ్రూపులకు టెహ్రాన్ మద్దతు ఇచ్చింది. దీంతో... ఇరాన్ - ఇజ్రాయెల్ లు బద్ధ శత్రువులుగా మారాయి. ఈ సమయంలో... ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. వారి నెక్స్ట్ టార్గెట్ పై పలు విశ్లేషణలు తెరపైకి వస్తున్నాయి. తాజాగా ఇజ్రాయెల్ పై ఇరాన్ దాడులు చేసిన నేపథ్యంలో... ఇరాన్ పాలకులు తమ ఆత్మరక్షణ శక్తిని, శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారు అని మొదలుపెట్టిన నెతన్యాహు... గతంలో డెయిఫ్, సిన్వార్ ఇలానే అర్థం చెసుకున్నారని.. ఇటీవల నస్రల్లా, షుక్ర కూడా అదే రీతిగా ఆలోచించారని.. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే ఆలోచిస్తుందంటూ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో... త్వరలో ఇరాన్ కూడా అర్థం చేసుకుంటుందని.. తమపై ఎవరు దాడి చేశారో వారిపై తాము దాడి చేస్తామని నెతన్యహు చేసిన నర్మగర్భ వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ గా మారాయి. దీంతో... ఐడీఎఫ్ నెక్స్ట్ టార్గెట్ ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీ అయ్యి ఉండొచ్చని అంటున్నారు పరిశీలకులు

## సాటి లేని మేటి అమ్మ



తేనెలోని తీయదనము
పూలలోని మెత్తదనము
తల్లి పిలుపులోనున్నది
మల్లెలోని తెలుపుతనము
మంచులోని చల్లదనము
దివ్వెలోని త్యాగగుణము
అమ్మ మనసులోనున్నది
తరిగిపోని మంచితనము
తారలోని చక్కదనము
మెరుపులోని చురుకుదనము
అమ్మ మాటలోనున్నది
అంతులేని గొప్పతనము
అమ్మ మనకు మూలధనము
ఆమె ఇంట పూలవనము
భువిని అనురాగ దేవత
గౌరవింప మన బాధ్యత
సాటి లేని మేటి అమ్మ
సదనంలో వెలుగు అమ్మ
సృష్టిలోన సాటి ఎవరు?
ప్రేమమూర్తి నిజము అమ్మ

**-గద్వాల సోమన్న**
9966414580

## వృక్షోత్పత్తికి మేము సైతం అంటున్నా వాసవి మాత ముద్దుబిడ్డలు

**విస్సన్నపేట అక్టోబర్ 2 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు ఇండియా వైడ్ అయిదు కోట్ల విత్తనాలు నాటే యజ్ఞంలో భాగంగా నడిచే నడకలో విసన్నపేట వాసవి క్లబ్ వి 212 ఏ సభ్యుల పిల్లలు కూడా మేము సైతం అంటూ పాల్గొన్నారు. చింత వెదురు జామ వెలగ కుంకుడు మేలు జాతి విత్తనాలను మట్టి గోలీలుగా చేసి 5000 విత్తనాలను రహదారుల వెంట వేయడం జరిగింది. ప్రస్తుతం మట్టిలో



మట్టిలా కలిసిన వర్షం పడిన సమయంలో ఆరోగ్యకరమైన మొక్కలుగా పెరిగేందుకు అవకాశం ఉన్నది అన్నారు. విత్తనాలను మట్టి ముద్దలుగా చేసే ప్రక్రియలో తమ పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని అదే ఉత్సాహంతో రహదారులకు ఇరువైపులా ఉన్న కంచెలు మామిడి తోటల కర్రలు సాళ్లు వెంట వేసేందుకు కూడా వారు చేయూత నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో పాల్గొన్న ప్రణతి కి క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు. క్లబ్ అధ్యక్షుడు చక్రవర్తి, కోశాధికారి గంగిశెట్టి మధుబాబు వనితా క్లబ్ అధ్యక్షురాలు నడిపల్లి నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి హిందూహైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరుద్ర సహిత ద్విశత చండీయాగం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ కన్యకా పరమేశ్వరీ విస్సంశెట్టి వేంకటరత్నం హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో లోకకల్యాణార్థం ఈ నెల మూడు నుంచి 12వ తేదీ వరకూ శ్రీ రుద్ర సహిత ద్విశత చండీయాగ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆ కమిటీ అధ్యక్షులు తొమ్మండ్రు శేషయ్య కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్‌లు చెప్పారు. ఈ సందర్భంగా కేబీఎన్ కళాశాల కమిటీ కార్యాలయంలో ఉత్సవ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.



అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ తమ కళాశాల ప్రాంగణంలోని శ్రీ దాసాంజనేయస్వామి దేవస్థానం వేదికగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు, అందులో భాగంగా ద్విశత చండీయాగ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చండీ సప్తసతి హోమంతో పాటుగా అమ్మవారి అలంకారానికి సంబంధించిన మూలమంత్ర సంపుటితో చండీహోమం చేయటం యాగం ప్రత్యేకత అన్నారు. కమిటీ అధ్యక్షులు టి.శేషయ్య మాట్లాడుతూ చండీహోమంతో పాటు నిత్యం రుద్ర, శ్రీరామ, ఆంజనేయ, సుదర్శన, లక్ష్మీగణపతి, గరుడ, మహాలక్ష్మీ, మృత్యుంజయ, మన్యుసూక్త, నవగ్రహ హోమాలు, కుంకుమార్చన జరుగుతాయన్నారు. తొమ్మిదో తేదీన విద్యార్థుల చేత మహాసరస్వతీ పూజను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకారం ఉంటుందని పేర్కొన్నారు. వేదపఠనరా, స్వామి వారి కల్యాణోత్సవం తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విజయదశమి రోజున పూర్ణహూతితో ఉత్సవాల పరిసమాప్తి జరుగుతుందన్నారు. కళాశాల కోశాధికారిత హరగోపాల్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మేధోవికాసం జరగాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కమిటీ సభ్యులు దుగ్గి రామకిషోర్, వైస్‌ప్రిన్సిపాల్ కే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టి విఎంసి ఆఫీస్ శుభ్రపరిచి మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన మేయర్, కమిషనర్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తామే స్వయంగా చీపుర్లు పట్టి విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయమును పరిశుభ్రపరచిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలను పరిశుభ్రపరుస్తూ మహాత్మునికి నివవాళులర్పిస్తూ స్మరించుకున్నారు.విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద కమిషనర్ ధ్యానచంద్ర, మేయర్ రాయన భాగ్యలక్ష్మి గాంధీ జయంతి సందర్భంగా మహాత్మునికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గాంధీ గారికి ఎంతో ఇష్టమైన స్వచ్ఛత ఇప్పుడు దేశం మొత్తం పాటిస్తోందని, ముఖ్యంగా విజయవాడ నగరపాలక సంస్థలో స్వచ్ఛత హి సేవ అంటూ సెప్టెంబర్ 17 నుండి మొదలుపెట్టి ఎన్నో కార్యక్రమాలు చేశారని, విజయవాడ స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా గత మూడు సంవత్సరాలలో ర్యాంకులు సాధించిందని అందుకు ముఖ్య కారణం పారిశుద్ధ్య కార్మికులే కాకుండా ప్రజలు కూడా అని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 2, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, విజయవాడ నగరాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, గాంధీ గారు ఎప్పుడూ ఒక మాట అనేవారని, స్వచ్ఛత గురించి మనం మాట్లాడాలంటే మనం ముందుగా చీపిరి పట్టుకొని స్వచ్ఛతను చూపించాలని, అలాగే ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని తెలిపారు.తదుపరి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజల మద్దతు, స్వచ్ఛత గురించి అవగాహన కల్పించే సెల్ఫీ స్టాండ్లలో పారిశుద్ధ్య కార్మికులు కార్పొరేషన్ సిబ్బందితో విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర సెల్ఫీ దిగి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, చీఫ్ సిటీ ప్లానర్ జీ వి జీ ఎస్ వి ప్రసాద్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి సత్యనారాయణ, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, మేనేజర్ ఏయూబి శర్మ, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ప్రబోధించిన సమతావాదమే దేశానికి రక్ష

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ
- గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ (ప్రతినిధి)**మహాత్మ గాంధీ ప్రబోధించిన సమతావాదమే భారతదేశానికి రక్షణ కల్పిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. అక్టోబరు 2వ తేది గాంధీ జయంతిని పుస్కరించుకుని సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఒన్‌టౌన్‌లోని గాంధీ పార్కులో సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం ఈ కార్యక్రమంలో జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మన దేశంలో అన్ని కులాలు, మతాలు సమైక్యంగా జీవించటానికి గాంధీజీ



సూచించిన సమతావాదం సరైయిందన్నారు. స్వాతంత్ర్య వచ్చిన 70ఏళ్ల తరువాత స్వాతంత్రోద్యమంలో పాల్గొనని వారు, గాంధీజీ ఆశయాలను మంటగలిపిన వారు కేంద్రంలో అధికారంలోకి వచ్చి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ వంటి మతోన్మాద శక్తులు అనేక మంది సనాతన ధర్మాన్ని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సనాతన ధర్మం గురించి ఏ మాత్రం తెలియని కొందరు, తెలిసో తెలియకో కొంత మంది సినీనటులు కూడా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అణగారిన వర్గాలను, మహిళలను కించపర్చే రీతిగా సనాతన ధర్మం ఉంటుందన్నారు. మన దేశంలో అనేక కులాలు, మతాలు, వివిధ భాషలు మాట్లాడే వారు కలిసి ఉండటానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, గాంధీజీ సమతావాదమే కారణం అన్నారు. సనాతన ధర్మం దేశానికి అరిష్టం అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవటానికి, లౌకికవాదాన్ని రక్షించటానికి గాంధీ చూపిన మార్గం అనుసరణీయం అన్నారు. ప్రపంచంలో అనేక మంది మహాత్ములు ఉన్నా 'నా జీవితమే నా సందేశం' అని ధైర్యంగా చెప్పిన మహనీయుడు గాంధీజీ మాత్రమే అన్నారు. గాంధీజీ స్ఫూర్తితో దేశాన్ని, రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని కాపాడటం కోసం ప్రజలు నడుం కట్టాలని కమ్యూనిస్టు పార్టీ తరుపున రామకృష్ణ పిలుపునిచ్చారు. ముందుగా పార్కులోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, తాడి పైడియ్య, కొట్టు రమణారావు, నగర కార్యవర్గ సభ్యులు డీ.వీ. రమణబాబు, తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, కంచర్ల నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, కోశాధికారి ఎం.సాయికుమార్, సీపీఐ స్థానిక నాయకులు ఎస్‌కే.నజీర్, కరోతి వెంకటేశ్వరరావు, బూర రామకృష్ణ, ప్రతిపాటి రాజు, మురుగేషన్ రాము, పగిడికత్తు రాము, తిప్పాబత్తుల వెంకటేశ్వరరావు, రాయన గురున్నాధం తదితరులు పాల్గొన్నారు.

## నిలువెత్తు స్నేహానికి నిదర్శనం సమతం గణేష్

- వైసీపీ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**



స్నేహానికి నిలువెత్తు నిదర్శనం స్వర్గీయ సమతం గణేష్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆకుల శ్రీనివాస్ కొనియాడారు. రవి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ తాలూకా ఆఫీస్ సెంటర్లో సమతం గణేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ సౌమ్యుడు, స్నేహశీలి, ఎదుట వ్యక్తి ఇబ్బందులలో ఉంటే దయార్ద్ర హృదయంతో ఆదుకునే మంచి వ్యక్తి అని ప్రశంసించారు. యూత్ కాంగ్రెస్ కమిటీలో పనిచేయడంతో పాటు, మాజీ డిప్యూటీ మేయర్ బర్మా సీతారామయ్యకు అత్యంత సన్నిహితంగా మెలిగిన వ్యక్తిని, సంఘ సేవలో చురుకుగా పాల్గొనే వారిని గుర్తు చేసుకుంటూ గణేష్ కు నివాళులర్పించారు .ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పుప్పాల రవి, ఎం.వి సుబ్బారావు (ప్రజాభీష్టం పత్రిక ఎడిటర్), అలంపూర్ణ, తమరాని రాము, పులిగడ్డ శ్రీనివాస్, చలమల శెట్టి శ్రీనివాస్, అశోక్ కుమార్, మారీదు రవి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పాస్ పుస్తకాలు అందజేసిన స్నేహ మెడికల్స్ ధర్మారావు

**జగ్గయ్యపేట అక్టోబర్ 2 (వార్తా ప్రభ)** పోగొట్టుకున్న పాస్ పుస్తకాలను పది సంవత్సరాలు జాగ్రత్తగా చేసి అందజేసిన స్నేహ మెడికల్స్ ధర్మారావు. బుధవారం నాడు పట్టణంలోని స్నేహ మెడికల్స్ ఓనర్ ధర్మారావు 10 సంవత్సరాల క్రితం మెడికల్ షాప్ లో మందులు కొనడానికి వచ్చి మర్చిపోయిన పాస్ పుస్తకాలను. ఎవరైనా వచ్చి అడుగుతారేమోనని ఎదురుచూసి ఎవరు రాకపోయేసరికి పాస్ పుస్తకం లోని వివరాల ద్వారా పొలం యజమానులకు సమాచారం ఇచ్చి. మండలం లోని అన్నవరం గ్రామానికి చెందిన వీఆర్ఏ రమేష్, గ్రామ నాయకుడు కేత శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, యజమాని చిగురుపాటి గోపికి పొలం పాస్ పుస్తకాలు అందజేశారు. పాస్ పుస్తకాలను జాగ్రత్తగా అందజేసిన స్నేహం మెడికల్స్ యజమాని ధర్మారావును గ్రామస్తులు అభినందించారు



## స్వచ్ఛ రహితమైన సమాజం అంటే కాలుష్యరహితమైన సమాజం- రాయన భాగ్యలక్ష్మి, మేయర్


సైకిల్ థన్ ద్వారా స్వచ్ఛత హి సేవ పై అవగాహన ప్రజల సహకారంతోనే సాధ్యం - ధ్యానచంద్ర, కమిషనర్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయుల భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర బుధవారం ఉదయం ఈట్ స్ట్రీట్ వద్ద నిర్వహించిన సైకిల్ థాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత అంటే కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాదు కాలుష్యం పరిశుభ్రత అని కాలుష్య రహిత సమాజంగా విజయవాడ నగరపాలక సంస్థ ఏర్పడేందుకు సైకిల్ థన్ కార్యక్రమాలు విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహించటం ఎంతో గర్వకారణమని విజయవాడ నగర ప్రజలు కూడా కనీస సెలవు దినాల్లో అయినా సైకిల్లు తొక్కే అలవాటును అలవర్చుకోవాలని తద్వారా పొల్యూషన్ తగ్గించడమే కాకుండా విజయవాడ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చని తెలిపారు.ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన సైకిల్ థన్ కార్యక్రమంలో కేవలం పరిసరాల పరిశుభ్రతం గురించి అవగాహన కల్పించడానికి సైకిల్ ర్యాలీని మాత్రమే కాకుండా సైకిల్ తొక్కడం వల్ల కాలుష్యరహిత సమాజాన్ని ఏర్పడటానికి తోడ్పడటానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రజలు, వాళ్లలో చైతన్యం కల్పించటమే కాకుండా వారి ద్వారా ఇతరులకు కూడా ఇటువంటి విషయాలపై అవగాహన కల్పించేటట్టు స్వచ్ఛతపై కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ నగరానికి వరదలు తర్వాత మనం ప్రజల సహకారంతోనే స్వచ్ఛత కార్యక్రమాలు విస్తృతంగా చేశారని తెలిపారు. తరువాత మేయర్ రాయన భాగ్యలక్ష్మి జెండా ఊపి సైకిల్థన్ ప్రారంభించారు. కమిషనర్ ధ్యానచంద్ర, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు, అధికారులు, సైకిల్ తొక్కి ఈ స్ట్రీట్ నుండి ప్రారంభమై బందు రోడ్డు మీదుగా బెంజ్ సర్కిల్ వైపుగా యూటర్న్ తీసుకొని తిరిగి ఈ స్ట్రీట్ వద్దకు చేరుకొని ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ చీరన్ రాయ్, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## సైబర్ నేరగాళ్ల వలలో పడిన చేజర్ల తహాశీల్దారు

**తహాశీల్దారు నుండి 3.5 లక్షల దోచేసిన సైబర్ నేరగాళ్ళు**



**చేజర్ల అక్టోబర్ 02 (వార్తా ప్రభ)** మండలానికి చెందిన తహాశీల్దారు వెంకట రమణనకు సైబర్ నేరగాళ్లు బెదిరింపు ఫోన్ కాల్స్ చేసి ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు బెదిరింపులకు సైబర్ నేరగాళ్లు పాల్పడ్డారు. ఆ సైబర్ నేరగాళ్లు తహాశీల్దారు వెంకటరమణను ఐదు లక్షలు డిమాండ్ చేయగా తహాశీల్దారు భయపడి సైబర్ నేరగాళ్ల వలలో పడి మూడున్నర లక్ష ఇచ్చారు. వెంటనే అనుమానం వచ్చిన తహాశీల్దారు వెంకటరమణ సంగం సీఐ వేమారెడ్డికి ఫిర్యాదు చేసారు.

## ఠాగూర్ గ్రంథాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుక

**విజయవాడ,అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి):**గవర్నర్ పేట, బందర్ రోడ్, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం నందు ఈ రోజు గాంధీ జయంతి ఘనంగా నిర్వహించడంజరిగినది.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి కే. రమాదేవి గాంధీ చిత్రపటానికి పూలవమాల వేసి నివాళి అర్పించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఆమె మాట్లాడుతూ మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ ఒక భారతీయ న్యాయవాది, వలసవాద వ్యతిరేక జాతీయవాద మరియు రాజకీయ నీతివేత్త , అతను బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం విజయవంతమైన ప్రచారానికి నాయకత్వం వహించడానికి అహింసాత్మక ప్రతిఘటనను ఉపయోగించాడు . అతను ప్రపంచవ్యాప్తంగా పౌర హక్కులు మరియు స్వేచ్ఛ కోసం ఉద్యమాలను ప్రేరేపించాడు. గౌరవప్రదమైన మహాత్మ ( సంస్కృతం నుండి 'గొప్ప-ఆత్మగల, గౌరవనీయమైన'), 1914లో దక్షిణాఫ్రికాలో అతనికి మొదటిసారి వర్తించబడింది , ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించబడుతోంది. అని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు గాంధీజీ గురించి చదివి వినిపించారు.దేశ భక్తి గీతాలు ఆలపించారు.అనంతరం చిత్ర లేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, గ్రంధాలయ అధికారిణి కె. రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రపంచానికి మహాత్మా గాంధీ జీవితం ఆదర్శప్రాయం

■ మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో రాంపిళ్ల జయప్రకాష్

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 : (వార్తా ప్రభ ప్రతినిధి)**జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికే ఆదర్శప్రాయమని మహాత్మా గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్( జే పీ) అన్నారు. బుధవారం విజయవాడ పాలఫ్యాక్టరీ సమీపంలోని సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో ఉన్న మహాత్మా గాంధీ దేవాలయంలో గాంధీ జయంతి వేడుకలు, గాంధీ దీక్షల మాల విరమణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ల జయప్రకాష్ మాట్లాడుతూ సత్యం అహింసలే ఆయుధాలుగా మహాత్మా గాంధీ భారతదేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. తన తాత సయ్యద్ రాంపిళ్ల అప్పలస్వామి, తన తల్లిదండ్రులు సర్దార్ రాంపిళ్ల సూర్యనారాయణ– నరసాయమ్మ దంపతులు స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులని, వారి



బాటలోనే వారి వారసులుగా తమ కుటుంబం గాంధీ మార్గంలో పయనిస్తోందని చెప్పారు. స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వారిపై బాంబులు వేసేందుకు పాల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న కొండపైన తన తల్లిదండ్రులు బాంబులు తయారు చేసిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. మహాత్ముని సిద్ధాంతాలను ప్రపంచమంతా గుర్తించి, గౌరవిస్తుందని అన్నారు. ప్రముఖ గాంధీయవాది ఉప్పులూరి లక్ష్మీనారాయణ పండితులు మహాత్మా గాంధీ ఆలయంలో గాంధీ హోమం నిర్వహించి పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్లు తమ్మిన హనుమ, తమ్మిన సోనియా, ప్రముఖ వ్యాపారవేత్త తమ్మిన మారుతి, డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బి. వసంత్ కుమార్, కార్యదర్శి కొండాయగుంట రాము, కోశాధికారి గుర్రం ఏడుకొండలు, సభ్యులు టి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా చిరాగా ఉత్సవం

**అనుమసముద్రంపేట అక్టోబర్ 02 (వార్తాప్రభ)** ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి 251వ ఉరుసు గంధ



మహోత్సవాల్లో భాగంగా చిరాగా దీపాలంకరణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ బోర్డు దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా సజ్జాదా నషీన్ ఎస్ జి ఎన్ హఫీజ్ పాషా ఆధ్వర్యంలో చిరాగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా తూర్పు వైపున దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు సలాములు గావించారు. అలాగే దర్గా ప్రాంగణంలోని కోనేరు చుట్టూ దర్గా ఈవో పర్యవేక్షణలో దీపాలను వెలిగించారు అనంతరం భక్తులు దర్గా చుట్టూ దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 02 (వార్తా ప్రభ ప్రతినిధి):–**సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ మరియు అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆగష్టు, సెప్టెంబరు నెలల వేతనాలు చెల్లించాలని సమగ్ర శిక్ష మరియు కేజీబీవీల రాష్ట్ర అధ్యక్షులు రత్నమాలిని, సైకం శివకుమారి రెడ్డి కోరారు. రెండు నెలలుగా వేతనాలు మంజూరు కాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ నిరుద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీకి వేతనాలు జమ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. పెరుగుతున్న నిత్యావసరాలు ధరలు చిరు ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, మా యొక్క ఇబ్బందులను అర్థం చేసుకొని సమగ్ర శిక్ష వారు వేతనాలు మంజూరు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు

### సమస్యలు పరిష్కారానికే గ్రామసభలు–నాగేశ్వరరెడ్డి




**రెడ్డిగూడెం అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం ఎం డి ఓ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. గ్రామసభను ఉద్దేశించి నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని సమస్యల పరిష్కారానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత ప్రజా ప్రతినిధులు ఉద్యోగులు గ్రామ ప్రజలపై ఉంటుందని ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశం వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఉపాధి పనులను గుర్తించడమని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం క్రొత్త రహదారులు వీధి దీపాలు పారిశుధ్య నిర్వహణ నూతన గృహాలు విద్య వైద్యం రాజధాని పోలవరం రోడ్లు, అభివృద్ధి చేసుకునే లాగా ప్రభుత్వం పనిచేస్తుందని ఈ ప్రభుత్వానికి సహకారం అందిద్దామని, అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేద్దామని నాగేశ్వరరెడ్డి అన్నారు

## దర్గాకు వచ్చిన యాత్రికులకు అన్నదాన కార్యక్రమం

**అనుమసముద్రంపేట అక్టోబర్ 02 (వార్తాప్రభ)**మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి గంధ మహోత్సవాలకు వచ్చిన భక్తులకు యాత్రికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మెయిన్ బజార్ వద్ద నగారాఖాన సెంటర్ సమీపంలోని రాజా వెంకటేశ్వర్లు కుమారులు రాజా శ్రీనివాసులు





రాజా సుధీర్ రాజా బాలాజీ లు దర్గాకు వచ్చిన యాత్రికులకు భోజన ప్యాకెట్లను అందజేశారు అలాగే మెయిన్ బజార్ లోని మరి కొంతమంది బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

## నేటి నుంచి దసరా నవరాత్రులు ప్రారంభం



**ఉరవకొండ అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి ):**ఉరవకొండ మండల పరిధిలో ని పెన్నాహోబిలం లో వెలసిన శ్రీ ఉద్భవం లక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 3 నుంచి దసరా నవరాత్రులు ప్రారంభిస్తున్నట్లు ఆలయ ఈఓ రమేష్ బాబు బుధవారం తెలిపారు. నవరాత్రులలో భాగంగా అమ్మవారు ఈ నెల 3న ఆదిలక్ష్మి 4న ధనలక్ష్మి,5న దాన్యలక్ష్మి, 6న సంతానలక్ష్మి,7న మహాలక్ష్మిగా, 8న గజలక్ష్మి, 9న విద్యాలక్ష్మిగా దర్శనమిస్తారని అక్కడ అర్చకులు దేవాలయం అధికారులు తెలిపారు.

## ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చే దిశగా వెల్ఫేర్ కార్యదర్శులు అడుగులు

### నియోజకవర్గ పరిధి దాటి పింఛన్లు అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమి ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చేందుకు సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శులు నియోజకవర్గ పరిధులు దాటి లబ్ధిదారులకు సకాలంలో పింఛన్లు అందజేస్తూ లబ్ధిదారుల దీవెనలు అందుకొంటున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కూడా కొంతమంది అనారోగ్యంతో బాధపడుతూ బంధువులు ఇళ్లల్లో ఆశ్రమం పొందినా.... అలాగే అనుకోని పరిస్థితుల్లో గాయపాలై శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారు తోబుట్టువుల వద్ద విశ్రాంతి తీసుకొంటున్నా ....అలాంటి వారు నియోజకవర్గ పరిధిలో లేకపోయినా లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్లు అందించడం హర్షణీయమే..విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ ప్రెజర్ పేటకు చెందిన ఒంటరి మహిళా పింఛను లబ్ధిదారిణి మోటపోతుల సీతా మహాలక్ష్మి (49) ఇటీవల ఇంట్లో జారిపడి తుంటి ఆపరేషన్ చేయించుకోంది, మైలవరం నియోజకవర్గ పరిధిలోని జక్కంపూడి కాలనీ సమీపంలో తన అక్క యేమినేని పద్మ ఇంట్లో విశ్రాంతి తీసుకొంటోంది. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 149 వ,సచివాలయం వెల్ఫేర్ కార్యదర్శి తూమాటి దేవిడ్ జాన్సన్ పింఛను లబ్ధిదారులకు అందించే క్రమంలో తన నియోజకవర్గ పరిధి దాటి స్వయంగా లబ్ధిదారునికి పింఛను అందించారు. తన విధినిర్వహణ భాధ్యతలు చాటుకోవడం హర్షణీయమని లబ్ధిదారులకు అభినందించారు.

## వరద బాధితులకు అందరూ అండగా ఉండాలి

■ కే బి ఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వరద బాధిత కుటుంబాలకు అందరూ అండగా ఉండాలని కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు అన్నారు. వంకదారు రంగయ్య, శకుంతల విద్యానిధి ఛైర్మన్ వంకదారు వాసుదేవరావు ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని కేబీఎన్ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన కేబీఎన్ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు, కోశాధికారి హరగోపాల్, హిందూహైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్‌లు పుస్తకాల పంపిణీని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వంకదారు వాసుదేవరావు తమ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. వరద బాధిత కుటుంబాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించటం ఆనందంగా ఉందన్నారు. వరద బాధితులకు కేబీఎన్ కళాశాల పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి అండగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో ఆయా సంస్థలు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కమిటీ సభ్యులు రామకిషోర్, హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత గాంధీజీ బాటలో నడవాలి

### నివాళులర్పించిన ఎన్డీయే కూటమి నాయకులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యువత గాంధీజీ చూపిన బాటలో నడవాలని ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తెలిపారు. భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ 155 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కూటమి నేతలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాన్ని నమ్మి అహింసతోనే ఏదైనా సాధించవచ్చని దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహానీయుడు గాంధీ అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలని గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధిస్తుందని గాంధీజీ బలంగా నమ్మారని తెలిపారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ కలలు కన్నా ఆశయాల కోసం కృషి చేస్తున్నాయని, యువత గాంధీజీ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు యేదుపాటి రామయ్య, బోగవల్లి శ్రీధర్, ఉమాకాంత్, పచ్చిపులుసు ప్రసాద్, గుడివాడ నరేంద్ర రాఘవ, ముదిగొండ శివ,మహేష్, నెలకుర్తి వెంకట్రావు, కాళిదాసు, లింగాల అనిల్, దొడ్ల రాజా, కీలారు శ్రీను, దుర్గారావు , సాయిరాం కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

■ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 02(వార్తా ప్రభ ప్రతినిధి):–**కొండపల్లి మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన 350 వరద బాధితులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నిత్యవసర వస్తువుల కిట్లను బుధవారం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ వి.ఆర్.కె నగర్ మహిళ, ప్రజా వైద్యశాల, కొండపల్లి, హ్యాపీ ఫ్యామిలీ కుటుంబ సభ్యుల సంయుక్త సౌజన్యంతో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిత్యావసర కిట్స్ అందజేశారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకుంటున్న దాతలను, స్వచ్ఛంద సంస్థలను, లయన్స్ క్లబ్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు దాదాపు సుమారు 75 వేల నిత్యవసర కిట్లను వరద బాధిత కుటుంబాలకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కృష్ణానదికి 11.47 కూసెక్కుల వరద, బుడమేరుకు 45 వేల క్యూసెక్కుల రెప్పపాటు వరదల ధాటికి మైలవరం నియోజకవర్గంలో తీవ్రనష్టం జరిగిందన్నారు. ఒకేసారి 50 చెరువులకు గండ్లు పడ్డాయని అన్నారు. ఆ విపత్కర సమయంలో ఉధృత వరదల నేపథ్యంలో అందరినీ అప్రమత్తం చేసి ప్రాణనష్టం గణనీయంగా తగ్గించినట్లు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కృషితో పాటు, ఆయన స్ఫూర్తితో తమవంతు సేవలు అందించామన్నారు. వరద విపత్తు నుంచి త్వరితగతిన కోలుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇన్వైట్ యువర్ కమిషనర్ విజేత ఇంటికి వెళ్లి బహుమతి ఇచ్చిన విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 2 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, బుధవారం ఉదయం "ఇన్వైట్ యువర్ కమిషనర్" కార్యక్రమం విజేత, భారతి నగర్ రెండవ లైన్ లో ఉన్న ధవలేశ్వరపు నాగలక్ష్మి ఇంటి వద్దకు వెళ్లి, స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా వారు నిర్వహించిన టెర్రస్ గార్డెన్ వీక్షించి వారికి పదివేల రూపాయల చెక్కును బహుకరించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విష రసాయన రహిత ఆహారం పండించుకొని తినటం వల్ల మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చునని, రసాయనలతో కూడిన ఎరువులు, పురుగుల మందుల ద్వారా పండించిన ఆహారాన్ని తినటం వల్ల అనేక రకముల వ్యాధులకు మన శరీరం నిలియం కాకుండా టెర్రస్ గార్డెన్, బాల్కనీ గార్డెన్, బ్యాక్ యాడ్ గార్డెన్, ద్వారా వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు సేంద్రియ పద్ధతిలో పండిస్తున్న కూరగాయలు, పండ్లు , పూలు వీరు చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఇటువంటి పద్ధతిని చిన్నపిల్లలు నీ చిన్నతనంలోనే నేర్పించాలని, విజయవాడ నగర పాలక సంస్థ వారి పాఠశాలలో ఇటువంటివి వారానికి ఒక్కసారైనా పిల్లలకి నేర్పించి వారి ద్వారా పండించేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటువంటి గార్డెన్స్ లో మొక్కలను పెంచడం ద్వారా ఉష్ణోగ్రతను ఒక శాతం తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో, వారికి తోచిన సమయంలో గార్డెనింగ్ అలవాటు చేసుకుంటే వారు ఆయురారోగ్యాలతో ఉండవచ్చని కాలుష్య సంబంధిత సమస్యలు ఎటువంటివి రావు అని తెలిపారు. ప్రతి ఇంట్లో గార్డెనింగ్ చేయడం వల్ల పర్యావరణ వ్యవస్థ మెరుగుపడుతుందని తెలిపారు పక్షుల జీవ వ్యవస్థ కూడా దీంతో మెరుగుతుందని అన్నారు. విష రసాయన రహిత, సేంద్రీయ పద్ధతిలో వన్ ఎర్త్ వన్ లైఫ్ వారు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ గా వారు వాలంటీర్ గా ఈ పనిని చేస్తున్నట్లు, అందుకు కార్పొరేషన్ సహకారం కూడా వాళ్ళు తీసుకుంటున్నట్లు తెలిపారు రైతు బజార్లో పడేసిన కూరగాయలను తీసుకువచ్చి వాటితో ఎరువులు తయారుచేసి టెర్రస్ గార్డెన్లో ఆ ఎరువును ఉపయోగిస్తూ కూరగాయలను పండిస్తూ వారు పండించిన కూరగాయలనే వండుకుని తింటున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థతో పాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, స్వచ్ఛ సర్వేక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూకసాని బాలాజీ కి శుభాకాంక్షలు తెలిపిన పామూరు పట్టణ టిడిపి శ్రేణులు




**కనిగిరి అక్టోబర్ 2 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి శ్రేణులు రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూకసాని బాలాజీ కి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పార్టీ పటిష్టానికి పనిచేసిన నూక సాని బాలాజీ కి సముచిత స్థానం లభించిందని అభినందించారు. షేక్ ఫత్తు మస్తాన్, మొబీనా మౌలాలి, రుసుం ఖాజా రఫీ, మాచర్ల రహిమాన్, నాయబ్ రసూల్, వై అస్లీమ్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ పంపిణీ



**రెడ్డిగూడెం అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి ):**: రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామానికి చెందిన తొమ్మండ్రు వెంకయ్య – అమల దంపతుల కుమార్తె సంగీత పుట్టినరోజు సందర్భంగా "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ ఆఫ్ ఫ్రీ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్" నందు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. వారికి సంస్థ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

# మహాత్మా గాంధీ భారత దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు,

**మహాత్మ గాంధీ కి నివాళులర్పించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,**



**జవహర్ నగర్, అక్టోబర్,02:(వార్తా ప్రభ )**జాతిపిత మహాత్మాగాంధీ 155 వ జయంతి సందర్భంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం నందు మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింస మార్గంలో పోరాడి భారత జాతికి స్వేచ్ఛ స్వతంత్రాలు అందించిన మన జాతిపిత మహాత్మా గాంధీ,భారత దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులని అన్నారు. అహింస మార్గం ఉద్యమం ద్వారా ఏదైనా సాధించవచ్చు అని నిరూపించారు. నేటి యువత గాంధీని ఆదర్శంగా తీసుకుని వారు చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్లు ఎడ్ల శ్రీనివాసరెడ్డి,పల్లపు రవి,బల్లి రోజా శ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంటల నిర్మాణం పై స్పెషల్ ఫోకస్ -కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో అక్టోబర్ 2 నుంచి డిసెంబర్ 31 వరకు సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు మరియు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా జలమండలి నిర్వహించనున్న 90 రోజుల స్పెషల్ డ్రైవ్ ను బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్పెషల్ డ్రైవ్ ను నేటి నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ల స్థితి, సామర్థ్యం పరిశీలిన,అవసరమైతే వాటి సామర్థ్యం పెంచడం,కాలం చెల్లిన పైపు లైన్ల మార్పు,నిత్యం పొంగే మ్యాన్ హోల్లను గుర్తించి,ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లాంటివి చేస్తారని చెప్పారు. ఎయిర్ టెక్ మిషన్లతో ప్రత్యేక సీవరేజ్ బృందాలు రోజూ రంగంలోకి దిగి క్షేత్ర స్థాయిలో పనిచేస్తాయని వెల్లడించారు. మొదటి మూడు నెలల్లో సీవరేజీ ఓవర్ ఫ్లో ను 30 శాతానికి తగ్గించేందుకు కార్యచరణ అమలుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. సేవరేజ్ ఓవర్ ఫ్లో, ఇంకుడు గుంతల నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెడతామని స్పష్టం చేశారు. వర్షం నీరు వృథాగా పోతున్నాయి వాటిని భూగర్భ జలాలు గా మార్చు కోవాలని ఉద్దేశ్యానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. వర్షం నీరు బయటికి పోకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని,అపార్ట్మెంట్స్,కాలనీలు అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ నరేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్,కైలాష్ సింగ్, ప్రకాశ్,బాబ్లు సింగ్,శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,లోకేందర్ రెడ్డి,చంద్ర శేఖర్,లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులను ఆదుకునే వారెవరు?

**విస్సన్నపేట అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి):**నవ్యాంధ్ర లో కొత్తగా రానున్న మద్యం పాలసీతో అతి తక్కువ ధరలకు మద్యం అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. డిమాండ్ సప్లై సూత్రం ఆధారంగా రాబోయే కాలంలో ఇప్పటివరకు కొనుగోలు చేస్తున్న బెల్లం కొనుగోలుదారులు తగ్గుతారని డిమాండ్ తగ్గటంతో ఆటోమేటిక్ చెరుకు రైతుల ఉప పంటలైన పంచదార పటిక బెల్లం తదితర ఉత్పత్తులపై ధరలు కూడా ఘననీయంగా తగ్గే పరిస్థితి ఉంటుందని ఒక అంచనా వినిపిస్తుంది. మరోవైపు నాటు సారా తయారీదారులు కనుమరుకు కానున్నట్లు పలువురు అనుకుంటున్నారు. బెల్లం కొనుగోలు చేసి భారీ సెట్టింగ్ తో ఊట నిల్వ చేసేందుకు డ్రమ్ములు భార్య అల్యూమినియం బిందెలు నాటు సారా తయారీకి సంబంధిత ఇంగ్రీడియన్స్ వీటన్నిటిని స్టోర్ చేసుకునేందుకు తోటలలో అటవీ ప్రాంతాలలో డెన్ లు ఏర్పాటు తదితరాలకు సంబంధించిన ఆర్థిక వసరుబాటు చూసుకోవలసి ఉండేది. బిక్కు బిక్కుమంటూ దొంగ చాటుగా నాటు సారా తయారీ చేసేందుకు వేలాది రూపాయలకు ఖర్చుపెట్టి మెయింటైన్ చేసిన ఏపీ ప్రభుత్వ నూతన విధానంతో మందుబాబులు నాటు సారా కొనుగోళ్లు మాని నేరుగా బ్రాందీ షాప్ కి వెళ్లి వంద రూపాయలు లోపు ధరకు క్వార్టర్ కొనుక్కుని ధైర్యంగా సేవించే పరిస్థితి రావడంతో బెల్లం అమ్మకాలు గణనీయంగా తగ్గే పరిస్థితి ఉన్నట్లుగా మార్కెట్ దారులు అంచనా వేస్తున్నారు.



# ఆయనే లేకపోతే మనం లేము అన్న తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్

**కుక్కడపు వెంకట నాగేశ్వరరావు**

**. విసన్నపేట అక్టోబర్ 2 , ( వార్త ప్రభ ప్రతినిధి):**స్వాతంత్రం తెచ్చేందుకు అహింస అనే ఆయుధంతో పోరాడే భారతావనికి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య సంకెళ్ళను విఛ్చిన్నం చేసి భారతావనికి స్వేచ్ఛను కల్పించిన మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం జరుగుతోందన్నారు. పొట్టి శ్రీరాములు మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు పలువురు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు గంధం సత్య శ్రీ హనుమంతరావు, మండల అధ్యక్షుడు బద్రీనాథ్ కంభంపాటి పట్టణ అధ్యక్షుడు అనుమోలు శివ బాజీ, ఒకటి శ్రీనివాస్ పాన్ బోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వి గిరిధర్ కే శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంగిలి పువ్వుల బతుకమ్మ వెళ్లి రావమ్మ







**తొర్రూర్ అక్టోబర్ 2 (వార్తా ప్రభ)** ఎంగిలి పువ్వుల బతుకమ్మ వెళ్లి రావమ్మా అంటూ పెద్దలు చిన్నలు మహిళా మణులంతా తొర్రూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో సందడి చేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో మహిళలకు ప్రతి ఏటా పెతరామాస మొదలుకొని తొమ్మిది రోజులు బొడ్డెమ్మతో ప్రారంభమై, ఎంగిలి పువ్వుల బతుకమ్మ గా జరుపుకునే పండుగ. పువ్వులతో పూజించడం ప్రపంచవ్యాప్తంగా ఉంటే, తెలంగాణలో మాత్రం పువ్వులనే దైవంగా ఆరాధించడం అనేది, ఓ ప్రత్యేక సంస్కృతి తెలంగాణ ప్రాంతంలోనే ఉండడం విశేషం. ఇలాంటి పండుగను అక్క చెల్లెలు, రంగురంగుల పువ్వులతో, బతుకమ్మను పేర్చి, చెరువు ప్రాంగణంలో, ఒక చోట సమూహంగా పెట్టి "ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ" అంటూ బతుకమ్మ పాటలతో కోలాటం లు వేయడంతో ఆ ప్రాంగణం కోలాహాలంగా మారింది. , అనంతరం నీటిలో ఎంగిలి పువ్వుల బతుకమ్మను నిమజ్జనం చేసి, వారు తెచ్చుకున్న ఫలహారాలు అందరికీ పంచి ఆనందాన్ని వ్యక్తపరచడంతో, చెరువు ప్రాంగణమంతా ఓ పువ్వుల వనం లాగా మారిపోయింది. దీన్ని చూస్తున్న ప్రజానీకానికి కన్నుల పండుగగా కనువిప్పు కలిగింది.

# స్వాతంత్ర సమపార్జనలో మహాత్మా గాంధీ అగ్ర గణ్యులు

**- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి యాదవ్**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని స్వాతి హైస్కూల్ ఆవరణలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి పుష్పాభిషేకం చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " భారతదేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన నాయకులలో మన జాతిపిత మహాత్మాగాంధీ అగ్రగణ్యుడు" అని అన్నారు. " రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య దాస్య శృంఖలాల నుండి సత్యము, అహింసలను సిద్ధాంతాలుగా చేసుకొని సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాడి మనకు స్వాతంత్ర్యము సంపాదించారు. మురికివాడలను శుభ్రం చేయడంతో పాటు సహపంక్తి భోజనాలు,దళితులను దేవాలయ ప్రవేశాలను చేయించి అన్ని మతాలు కులాలు ఒకటేనని చాటి చెప్పిన మానవతావాది. 20వ శతాబ్దంలోని రాజకీయ నాయకులలో అత్యధికంగా మానవాళిని ప్రభావితం చేసిన రాజకీయ నాయకునిగా అతనిని కేబుల్ న్యూస్ నెట్వర్క్ సి ఎన్ ఎన్ జరిపిన సర్వే ద్వారా ప్రజలు గుర్తించారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హింసోన్మాదం పేట్రేగి పోతున్నాయి. వీటితో ప్రాణనష్టం,ఆర్థిక నష్టముతో పాటు అభివృద్ధికి ప్రతిబంధకం ఏర్పడుతుంది. హింసావాద చర్యల పరిష్కారం దిశగా ఐక్యరాజ్యసమితి వారు మహాత్మాగాంధీ ప్రపంచానికి అందించిన అహింసావాదాన్ని పాటించడమే ఏకైక పరిష్కారం భావించి 2007 సంవత్సరము నుండి ఆయన జన్మదినాన్ని ' అంతర్జాతీయ అహింసా దినోత్సవము 'గా ప్రకటించి అమలుచేయుచున్నారు. ప్రతి ఒక్కరూ మన మతాన్ని మనం ప్రేమించుకుంటూ ఎదుటి మతాన్ని గౌరవిస్తూ గాంధీ సిద్ధాంతాలను చిత్తశుద్ధితో పాటిస్తూ అభివృద్ధికి బాటలు వేద్దాం" అని కోరారు. లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. ఫణికుమార్, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికుల కు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస పరిషత్ ఆర్యభట్ట శాఖ సభ్యులు శ్రీయుతులు బాల్ద అశోక్ ,సురేందర్ రెడ్డి, యోగానందం శ్రీనివాస్ మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వర రావు,వాణి సాంబశివరావు,అమ్మయ్య చౌదరి,నండూరి వేంకటేశ్వర రాజు,అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


# అహింసే ఆయుధంగా భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు గాంధీ




**శేరిలింగంవల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ)** మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయిరాంనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సాయిరాం నగర్ కాలనీలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు,బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాడి భారతీయులకు స్వేచ్ఛ,స్వతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. అహింస మార్గంలో తెల్లదొరలని తరిమికొట్టిన అఖండ భారతావనికి విముక్తి కలిగించిన భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి నేడు అని అన్నారు,అనంతరం స్వచ్ భారత్ ద్వారా వర్షాకాలం లో వచ్చే డెంగ్యూ,మలేరియా,చికెన్ గునియా వంటి వ్యాధులనుండి రక్షించు కోవడానికి మన చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కలిదిండి రోజా,పురుషోత్తంయాదవ్,రఘురామిరెడ్డి,శ్రీనివాస్,పి వై రమేష్,జాంగిర్,రాజు ముదిరాజ్,నర్సింగ్,సుజాతా,కాలనీ వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య పౌర్ణమి అన్నదానం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది

**శ్రీ బాలాజీ అమావాస్య అన్నదాన కమిటీ సభ్యులు,**




**జవహర్ నగర్, అక్టోబర్ 02 (వార్తా ప్రభ)**అన్నదానం మహాదానమని అమావాస్య పౌర్ణమి స్థితులలో అన్నదానం చేయడం పితృదేవతల్ని స్మరించడం లాంటిదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ శ్రీ బాలాజీ అమావాస్య అన్నప్రసాద వితరణ కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం. ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతినెల అంబేద్కర్ నగర్ నోబుల్ స్కూల్ ఎదురుగా శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని యధావిధిగా కమిటీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారతీయ సాంప్రదాయంలో అన్నదానానికి విశిష్టమైన స్థానం ఉన్నదని. యాచకులకు. అన్నార్తులకు. ఆహారాన్ని వడ్డించడం వారి ఆకలిని తీర్చడం విశిష్టమైన సేవ లాంటిదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ కుతాడి సాయికుమార్. బల్లి శ్రీనివాస్. వెంకట నరసయ్య. మానుపాటి వెంకటేశం. బాల మహేష్ గుప్తా. పంతంగి సిద్దులు యాదవ్. మూల సోమయ్య గౌడ్. వల్లాల వెంకటయ్య యాదవ్. పెద్ది మురళి. పొలాస కిరణ్ కుమార్. శగంటి వెంకటేష్. గణేష్. కనకయ్య గౌడ్. దశరథ్ గౌడ్. బూడిద నరేందర్. గౌరీ శంకర్ గుప్తా. కందుకూరి కృష్ణ. అబ్బ గోని రాజ్ కుమార్ గౌడ్. కటకం శ్రీనివాస్. అల్వాల్ నాగరాజు. జ్ఞానేశ్వర్ గౌడ్. మద్దోజు నరేష్ చారి. జడల కృష్ణ. మంద రాజు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.




జవహర్ నగర్ లో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన సిపిఐ నాయకులు **( వార్త ప్రభ ) జవహర్ నగర్**

# పెద్దనాళాల స్థితి సమీక్షిస్తూ మురుగు నీరు ఎప్పటికప్పుడే క్లియర్ చేస్తున్నాం -కార్పొరేటర్ హమీద్ పటేల్




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 3వ నంబర్ వీధిలో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చెయ్యటం జరుగుతున్నది. పెద్ద నాలాలో పేరుకుపోయిన మట్టి, రాళ్ళను,చెత్తను జీహెచ్ఎంసీ అధికారులు సహకారంతో జేసీబీతో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్మాట్లాడుతూ స్థానిక నాయకులు,ప్రజలు విజ్ఞప్తి మేరకు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో గల పెద్ద ఓపెన్ నాలాను క్లియర్ చేయించటం జరుగుతున్నదని తెలియజేశారు. ఈ మధ్య కాలంలో అనుకోకుండా అప్పుడుడప్పుడు కురుస్తున్న వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ జీహెచ్ఎంసీ అధికారులతో కలసి జేసీబీ సహాయంతో క్లియర్ చేయించటం జరుగుతున్నదని అని తెలిపారు. పై బస్తీలు, కాలనీలల నుండి వచ్చే మురుగు నీరు ప్రేమ్ నగర్ ఏ బ్లాకులోని పెద్ద నాలాలోనికి చేరుతుందని కాబట్టి ఎప్పటికప్పుడు ఈ పెద్ద నాలా యొక్క స్థితిని సమీక్షిస్తూ క్లియర్ చేయించటం జరుగుతున్నదని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు.

# మహాత్మా గాంధీ ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకులు -బిజెపి నేత రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్,మక్త మహబూబ్ పేట్ బీజేవైఎం నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాపూజీని ఫాలో అయ్యేవారు మనదేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా చాలామంది ఉన్నారని తెలియజేస్తూ,ఆయన గొప్ప మాటలు ఎంతో మందికి ఓ స్ఫూర్తిదాయకం,తన అహింసా సందేశంతో దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి మహాత్మా గాంధీ గా పిలవబడే మోహన్ దాస్ కరంచంద్ గాంధీ దేశ స్వతంత్రం కోసం శాంతి, అహింసలను ఆయుధాలుగా మలుచుకొని బ్రిటిష్ వారితో పోరాడి విశ్వ,విఖ్యాతిగాంచిన నాయకుడు అయ్యారని తెలుపుతూ "మానవులంతా ఒక్కటే" "అందరూ సమానమే" అన్న పరమ సత్యాన్ని ప్రసాదించి తెల్ల దొరల అహంకారాన్ని ఎదిరించిన బహుశాలి. బాపూజీ జయంతి సందర్భంగా ఆయన ఆలోచనలు,సిద్ధాంతాలను తెలుసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రవి కుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు,సీనియర్ నాయకులు నాగుల గౌడ్, రాజేష్ గౌడ్,%ు%శ్రీనివాస్,లక్ష్మణ్ ముదిరాజ్,శివరాజ్ ముదిరాజ్ ,రామకృష్ణారెడ్డి, సురేష్ ముదిరాజ్,కిరణ్ రెడ్డి శివారెడ్డి,బాబు ముదిరాజ్,రాము,శంకరయ్య మల్లేష్ ,మన్యం,చందు, ప్రేమ్, ప్రవీణ్,గౌతమ్,నరేష్,గోపి , ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ కన్న కలలు నిజం చేద్దాం

**-కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 2 (వార్తాప్రభ):**మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మదినగూడా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ వి.జగదీశ్వర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్ముని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని,గాంధీజీ చూపిన అహింసామార్గంలో అంతా నడవాలని అన్నారు. అహింసే ఆయుధంగా గాంధీజీ తెల్లదొరలను దేశం నుంచి వెళ్లగొట్టారని,గాంధీజీ కన్న కలలను సాకారం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినోద్ రావు,విజయ్ భాస్కర్ రెడ్డి,ఆంజనేయులు,శ్రీనివాస్ గౌడ్,భీరప్ప,శేఖర్,వెంకటేష్,సాయి యాదవ్,రాంబాబు,నాగేశ్వ రరావు,విష్ణు,బాలకృష్ణ,వీరభద్ర రావు,రాజశేఖర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,బ్రహ్మ రెడ్డి,లక్ష్మీ నారాయణ,భరత్,రఘు,రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## దసరా ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం (పెద్ద శివాలయం), శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లలో వార్షిక శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు దసరా సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ శ్రీ అమ్మవారి ఆశీస్సులు తో గుడివాడను పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సదరు దసరా కార్యక్రమంలో అన్నియు భక్తులకు ఏ విధంగా ఇబ్బంది కలగకుండా అత్యంత వైభవంగా నిర్వహించాలని కార్యనిర్వహణ అధికారి కందుల వేణుగోపాలరావు కి సూచించారు. తొలుత దేవస్థానం అర్చక స్వాములు వేదపండితులచే ఎమ్మెల్యే రాము కి వేద ఆశీర్వచనం, చిరు సత్కారం గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదరు దేవస్థానముల కార్యనిర్వహణ అధికారి శ్రీ కందుల వేణుగోపాలరావు మరియు దేవస్థానం అర్చక స్వాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా బిజేపీ, గుడివాడ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ..



**గుడివాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** గాంధీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ మండపము నందు ఆయనకు ఘనంగా నివాళులర్పించి సేవాహి స్వచ్ఛత కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర డిస్ప్లేన్ కమిటీ చైర్మన్ పాకా సత్యనారాయణ అలాగే జిల్లా బిజెపి అధ్యక్షులు గుత్తికొండ శ్రీ రాజబాబు, జిల్లా ఇంచార్జ్ ఉన్నిమట్ల కపర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీ మహాత్ముని యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో భారతీయ జనతా పార్టీ విశేషమైన కృషి చేస్తుందని.. స్వచ్ఛభారత్ కార్యక్రమం గాంధీ యొక్క ఆలోచన విధానం నుంచే మోడీ తీసుకొని దేశవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం ద్వారా దేశంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేటట్టుగా ఆయన చర్యలు తీసుకోవడం జరిగిందిన్నారు. అలాగే ఈ రోజున మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతిని కూడా పురస్కరించుకొని బిజెపి నాయకులు గాంధీ మండలం నందు గల శాస్త్రి గారి యొక్క విగ్రహానికి కూడా పుష్పమాలలు వేసి ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ గుడివాడ అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్, నియోజకవర్గం కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్, నందివాడ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు వాసుపల్లి రాంప్రసాద్ సంగటి త్రినాథ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళీ, యువ నాయకులు దేవరపల్లి వెంకటేష్ (చిన్న), గానుగుల రాజా, చింతపల్లి రాంబాబు, కొయ్యల శ్రీనివాస్, గిడుగు బాలాజీ, పట్టణ ట్రెజరర్ తిరుపాల్ గుప్తా మచ్చ శివ భాను ప్రకాష్ శ్రీకాంత్ పులప వరప్రసాద్ బేతపూడి అనిల్ కుమార్ చిలకా సతీష్ చిలకా వెంకటేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా గుడివాడ శాఖ వారి ఆధ్వర్యంలో.. ఘనంగా గాంధీ, శాస్త్రీ జీల జయంతి కార్యక్రమాలు




**గుడివాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జీల జయంతి సందర్భంగా స్థానిక గాంధీ మండపం నందు మానతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖ ఆధ్వర్యాన మహాత్మా గాంధీ శాస్త్రీజీల విగ్రహాలకు నూలుదండలతో పూలదండలతో ఘనంగా నివాళులర్పించడము జరిగింది. ఈ సందర్భంగా దండమూడి సీతారామస్వామి తల్లి గారైన దండమూడి సంపూర్ణమ్మ గారి వర్ధంతి సందర్భంగా దండమూడి సీతారామస్వామి, జయలక్ష్మి సౌజన్యముతో ఆహారపు ప్యాకెట్‌ల పంపిణీ, మానవతా సభ్యుడు నాగేశ్వర శర్మ బావగారైన రాళ్ల బండి కామేశ్వరరావు వితరణతో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి, సంస్థ చైర్మన్ వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ సీతారామస్వామి, సెక్రటరీ నందమూరి పద్మజ, కోశాధికారి చంద్రశేఖర రావు, జాయింట్ సెక్రటరీ చలువది మోహనరావు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ సురేంద్ర, ఈసీ మెంబర్స్ ఘంటసాల రామకృష్ణ, బి రాధాకృష్ణ అడ్వైజరీబోర్డ్ సభ్యుడు మెరుగుమాల బ్రహ్మయ్య, సిహెచ్ నాగేశ్వరశర్మ, ఉప్పలపాటి రాధ, ఇతర సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ 49వ వార్షికోత్సవ వేడుకలు



**తిరుపతి,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** మంగళ్ విద్యాలయం పేటమిట్ట గ్రామమునందు 49వ శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే నెపంతో పాటూరి రాజగోపాల్ నాయుడు స్ఫూర్తితో డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు శ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి అందులో ఎంతో మంది దాతలను భాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ , బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన 200 మంది విద్యార్థినీ విద్యార్థులకు 40 లక్షల రూపాయలు ఉపకార వేతనాలను అందించారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ఇటీవల తాను రాసిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఆ పుస్తకం మొదటి ముద్రణలోని 5000 పుస్తకాలు అమ్ముడయ్యాయి. ఆ పుస్తకాల ద్వారా వచ్చిన నగదును అక్షరాల 50 లక్షల రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆ మొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు ఐదువేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు ఇందులో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డబ్బులు కూడా ఉన్నది అని తెలియజేశారు. ఈ సందర్భంగా అమర్ రాజా సంస్థల అధినేత గల రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే దేయంగా 1968లో 1000 రూపాయల పెట్టుబడితో ఈ ట్రస్ట్ ను స్థాపించగా నేడ 10 కోట్ల వరకు చేరిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు. ఈ ట్రస్ట్ కు విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు అయిన డాక్టర్ గౌరనేని రమాదేవి మాట్లాడుతూ లబ్ధి పొందినవిద్యార్థులందరూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా అలరించాయి, ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత నామిని సుబ్రమణ్యం, ఈ సంస్థ కార్యదర్శి గల్లా విజయ నాయుడు గారు, కార్యవర్గ సభ్యులైన మహదేవ నాయుడు గారు, సతీష్ రాళ్ళపల్లి, గల్లా రాజశేఖర్,బాలాజీ కిరణ్ ,ఉమాకాంత్, పేటమిట్ట గ్రామ సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ గారు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, దాతలు, పుర ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అహింసతో కూడా రాజ్యాలు గెలవచ్చని నిరూపించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ..

- గుడివాడలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు..
- మున్సిపల్ కార్యాలయంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..
- ఆలయ ఈవో యార్లగడ్డ..
- ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో..
- శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో..
- ముస్లీం ఐక్య వేదిక ఆధ్వర్యంలో..
- లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో..
- గుడివాడ రూరల్ మం॥ బొమ్ములూరు గ్రామంలో..






**గుడివాడ,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** రాజ్యాలు గెలవాలంటే యుద్ధాలే చేయక్కర్లేదు.. అహింసతో కూడా పోరాడి గెలవచ్చని నిరూపించిన మహానుభావుడు జాతిపిత మహాత్మా గాంధీ అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం లోనీ మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూలమాలలతో నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ..** ఒక్కడిగా ముందుకు వచ్చిన మహాత్మా గాంధీ.. తన పోరాటంలో భారతదేశం మొత్తాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహానుభావుడన్నారు. మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వ్యక్తులు ప్రపంచంలో ఎవరూ ఉండరనీ.. తరాలు మారిన గాంధీ సిద్ధాంతాలు.. ఆయన చేసిన పోరాటాలు చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటాయన్నారు.ప్రపంచంలో నేటికీ కోట్లాదిమంది గాంధీ చూపిన బాటలో నడుస్తున్నారంటే.. ఆయన సిద్ధాంతాలు ఎంత గొప్పవో చెప్పనవసరం లేదని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ మేనేజర్ శ్రీనివాసులు, ఏవో జి.టీ.నాయుడు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అందుగుల యేసు పాదం, మెరుగుమాల బ్రహ్మయ్య, పురపాలక సంఘ అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఆలయ ఈవో యార్లగడ్డ.. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో.. :** గాంధీజీ జయంతి సందర్భంగా గుడివాడ మెయిన్ రోడ్ లో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం చెందిన మహాత్మా గాంధీ మండపంలో బుధవారం అక్టోబర్ 2 గాంధీజీ జయంతి సందర్భంగా దేవాలయ ఈ.వో యార్లగడ్డ వాసు, దేవాలయ చైర్మన్ సాయిన రాజేష్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు శలంకాయల లీలా కుమారి, లోయ వాసు, విక్కు తి పోతురాజు, పంచుమర్తి శ్రీనివాసరావు, ఎరికపాటి సుశీల, వీరమాచినేని శైలజ మరియు నవత ట్రాన్స్పోర్ట్ గుడివాడ అధినేత పి సతీష్ దేవాలయ సిబ్బంది మురళీ, నారాయణ తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో.. :** శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ మండపంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 155 వ జయంతి సందర్భంగా మన జాతిపిత మహాత్మా గాంధీజీ.. 120 వ జయంతి సందర్భంగా జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో దేశానికి దిశ దశ నిర్దేశించిన మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధులు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వారిని స్మరించుకుంటా వారికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ అజయ్ కుమార్, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, బోనం గోపిక, కీ॥ శే॥ సి ఎస్ ఆర్ దాస్ గారి కుమార్తె రూప, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల తాతారావు, జాజుల మునీంద్ర, బత్తుల ప్రసాద్ (ఫేమస్ టైలర్), అత్తులూరి బాలాజీ, కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో.. :** లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారి ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డు లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, ఉపాధ్యక్షులు విజయ భాస్కరరావు, సనకా సుబ్బారావు, ఎం. వీర శేఖర్, మల్లంపల్లి వెంకట్రావు, పామర్తి కేశవరావు, కృష్ణంరాజు నారాయణరెడ్డి, అయ్యప్ప క్లాత్ స్టోర్స్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ రూరల్ మం॥ బొమ్ములూరు గ్రామంలో.. :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా గుడివాడ నియోజకవర్గ బొమ్ములూరు మండలంలో సచివాలయం ఆఫీసులో గ్రామ సభ నిర్వహించారు. సచివాలయం సిబ్బందికి అంగన్వాడి సిబ్బందికి పంచాయతీ సిబ్బందికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి), తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షుడు వాసే మురళీ, బొమ్మలూరు విద్యా కమిటీ చైర్మన్ ఉసల రమేష్, సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

**ముస్లీం ఐక్య వేదిక ఆధ్వర్యంలో.. :** బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అలాగే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక తరపున వారికి పూలమాలవేసి అంజలి ఘటించడమైనది. ఈ కార్యక్రమంలో సయ్యదు మహబూబ్ ఆలీ, మెరుగమాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఎస్కే వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్ లో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్డీవో ఆఫీస్ గ్రౌండ్ సభ్యులందరూ పూలమాల వేసి నివాళులర్పిండం జరిగింది.

## మహాత్మా గాంధీజీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు



**వీరులపాడు,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** జయంతి గ్రామంలో సచివాలయం లో మహాత్మా గాంధీజీ జన్మదిన వేడుకలతో పాటు భారతదేశం రెండో ప్రధానమంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలు సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరావు, గ్రామ సర్పంచ్ మారపాక మహాలక్ష్మి మరియు చీదిరాల భారత్ రెడ్డి , మరియూ ఫీల్డ్ అసిస్టెంట్ కటారం శ్రీనివాసరావు , మేట్స్ మరియు ఉపాధి హామీ పనులు కూలీలు సంబంధించిన గ్రామసభ నిర్వహించబడింది సభలో మాట్లాడుతూ గువ్వల సత్యనారాయణ జాతిపిత మహాత్మా గాంధీజీ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు శాంతియుతంగా అహింస మార్గంలో బ్రిటిష్ వారిపై పోరాడి మనకు స్వాతంత్రం తీసుకొచ్చారని పేర్కొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో, ప్రజా ప్రతినిధులు




**విస్సన్నపేట,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** స్థానిక మండలం లో గ్రామ పంచాయతీల పరిధిలో గాంధీ జయంతి సంద ర్భంగా ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ ఆదేశాలతో గ్రామ సభలు నిర్వహించారు. తాత కుంట్ల గ్రామపంచా యతీ పరిధిలో సర్పంచ్ పి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ఎస్ వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. విస్సన్నపేట గ్రామ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను ) , పట్టణ వైసిపి అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు ఈవో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. తాత కుంట్ల గ్రామంలో జరిగిన సమావేశంలో టిడిపి నాయకులు రాజశేఖర్ మురళి బిజెపి నాయకులు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఆయనే లేకపోతే మనం లేము అన్న తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్

- కుక్కడపు వెంకట నాగేశ్వరరావు



**విస్సన్నపేట,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** స్వాతంత్రం తెచ్చేందుకు అహింస అనే ఆయుధంతో పోరాడే భారతావనికి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య సంకెళ్ళను విచ్ఛిన్నం చేసి భారతావనికి స్వేచ్ఛను కల్పించిన మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ జాతిపిత మహాత్మా గాంధీ జయంతి జరుపుకోవడం జరుగుతోందన్నారు. పొట్టి శ్రీరాములు మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు పలువురు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు గంధం సత్య శ్రీ హనుమంతరావు, మండల అధ్యక్షుడు బద్రీనాథ్ కంభంపాటి పట్టణ అధ్యక్షుడు అనుమోలు శివ బాజీ, ఒకటి శ్రీనివాస్ పాన్ బోకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వి గిరిధర్ కే శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిక పూడి ఒక కోహినూర్ వజ్రం అన్న రామకృష్ణ



**విస్సన్నపేట,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** అమరావతి పోరాటయోధుడు మనసున్న మారాజు మన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అని ఏరి కోరి అభ్యర్థిగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పంపారని ఆ గౌరవాన్ని మనం కాపాడుదాం అని టిడిపి సీనియర్ లీడర్ రామకృష్ణ అన్నారు. కలిసి పని చేద్దాం స్వర్ణాంధ్ర సాధిద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ



**ఉండి,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** పేదలకు సహాయం చేయటం లో లయన్స్ క్లబ్ ముందుటుందని క్లబ్ అధ్యక్షులు సత్తి బ్రహ్మ రెడ్డి అన్నారు.బుధవారం ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యూనియన్ బ్యాంకు మేనేజర్ సిబ్బంది బొండాడ కేశవ రావు ఆర్థిక సౌజన్యం తో ఈ కార్యక్రమం నిర్వహించారు. బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ఫణికుమార్, ఉపాధక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ రుద్రరాజు నరసరాజు, కేశవరావు లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ ను సత్కరించారు. ఈ కార్యక్రమం లో కాగిత మహంకాళి, పాలతీర్థపు నరసింగరావు,ముదునూరి విజయ,భూపతిరాజు హరనాథ్ రాజు, కలిదిండి సీతారామరాజు, నంబూరి కాశీ విశ్వేశర రావు తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణకు ఐక్యంగా కదులుదాం: ఎమ్మెల్యే పంతం నానాజీ

- నగర సంకీర్తన చేస్తూ అశేష జనసందోహం నడుమ
- సర్పవరం నుండి భావనారాయణ స్వామి ఆలయం వరకు పాదయాత్ర



**కాకినాడ రూరల్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా (భారీ ర్యాలీతో) సర్పవరం జంక్షన్ నుండి భావన్నారాయణ స్వామి ఆలయం వరకు నగర సంకీర్తన చేస్తూ పాదయాత్ర చేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు చేసిన పాపానికి ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా సోమవారం వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో దీపారాధన, మంగళవారం వంద మంది వేద పండి తులతో నమో నారాయణాయ మంత్రం పఠనం చేయడం జరిగిందని బుధవారం నగర సంకీర్తన చేస్తూ సర్పవరం జంక్షన్ నుండి భావన్నారాయణ స్వామి ఆలయం వరకు కోలాటం, సంకీర్తన చేస్తూ వేల మంది భక్తులతో పాదయాత్ర చేపట్టి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని అన్నారు. అలాగే టెంపుల్ టూరిజంలో భావన్నారాయణ స్వామి ఆలయం చేర్చడం జరిగిందని దీనితో భావన్నారాయణ స్వామి ఆలయం ప్రతిష్ట దేశ వ్యాప్తంగా వ్యాపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన , తెదేపా, భాజపా పార్టీల కార్యకర్తలు,భక్తులు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు.

## గాంధీ మహాత్మునికి బి.సి. నేత "భేరి"ఘన నివాళులు




**హైదరాబాద్,అక్టోబరు 2 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్, నేతాజీ నగర్ కాలనీలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ మహాత్ముని చిత్రానికి పూలమాలలు వేసి ఘన నివాళులు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మన దేశాన్ని సత్యం అహింస శాంతి అను పదునైన పదాలనే ఆయుధాలతో పరాయి పాలన నుండి తరిమి కొట్టి మనకు స్వాతంత్రాన్ని తీసుకొచ్చాడు అని అన్నారు. ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవకు మనం ముద్దుగా జాతిపిత అని పిలుచుకుంటున్నాం అని అన్నారు.మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, 2 అక్టోబర్ 1869 – 30 జనవరి 1948) ఒక భారతీయ న్యాయవాది, వలసవాద వ్యతిరేక జాతీయవాది మరియు రాజకీయ నైతికవేత్త , అతను బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం విజయవంతమైన ప్రచారానికి నాయకత్వం వహించడానికి అహింసాత్మక ప్రతిఘటనను ఉపయోగించాడు అని అన్నారు. అతను ఈప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కులు మరియు స్వేచ్ఛ కోసం ఉద్యమాలను ప్రేరేపించాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ఉపాధ్యక్షులు రాయుడు, రవి నాయక్, వెంకటేష్ ముదిరాజ్, చిట్టెమ్మ లాల్ రెడ్డి, పుష్ప రెడ్డి, జయ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, రాజు, సంపత్, వేణు, శంకర్ మార్వాడి, అశోక్, మరియు కాలనీ అసోసియేషన్ పెద్దలు మహిళా సంఘం నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాపూజీ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188